## హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే



**ప్రజాపక్షం/అబ్దులాపూర్‌మెట్ :** రైతు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఆదివారం పెద్ద అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బానా సంచా కాల్చి, సిఎం రేవంత్‌రెడ్డి ఫొటోకు పాలభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జెపాల్‌రెడ్డి, ఎఐసిసి నాయకులు వల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు చేవుల హరిశంకర్, రాజేంద్రర్, చామ క్రిష్ణరెడ్డి, చర్లపల్లి శంకరయ్య గౌడ్,సిద్దేక్కి మెహన్‌రెడ్డి, దేవిడి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నీట్ పరీక్షపత్రం లీకేజీ

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నీట్ పరీక్ష పత్రం లీకేజీ అయిందని, ఇందుకు పూర్తి బాధ్యత వహించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం షాద్‌నగర్ నుండి యువజన కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున రాష్ట్ర బిజెపి కార్యాలయం ముట్టడికి బయల్దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా అందె మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులకు తక్షణమే అరెస్టు చేయడంతోపాటు నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.

## అత్యాచారం.. నిందితుడిపై పోక్సో

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రేమిస్తున్నానుంటూ ఇంటర్ విద్యార్థినికి మాయమాటలు చెప్పి అత్యాచారం చేసిన యువకుడిపై నారాయణగూడ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎసిపి శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సైఫాబాద్ ప్రాంతానికి చెందిన ఖలీల్ నారాయణగూడలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినికి ప్రేమిస్తున్నానని చెప్పి అత్యాచారం చేశాడు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఖలీల్‌ను అరెస్టు చేశారు.

## 76కిలోల గంజాయి పట్టివేత



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం జరిపిన దాడుల్లో 76 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల నుంచి గంజాయిని తక్కువ ధరకు ఖరీదు చేసి హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందడంతో జిన్నారం పల్లిలో రెండు ఆటోలో తరలిస్తున్న 76 కిలోలు, బైక్‌పై తరలిస్తున్న 4.50 కిలోల గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెండు ఆటోలు, బైక్‌ను సీజ్ చేసి నలుగురిని అరెస్టు చేశారు.

**దూల్‌పేట్‌లో..** ఆదివారం దూల్‌పేటలో జరిపిన తనిఖీల్లో రూ. 3.50 లక్షల విలువ చేసే 17.1 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ సూపరింటెండెంట్ నంద్యాల అంజిరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దూల్‌పేట్‌కు చెందిన దినేష్ సింగ కర్నాటక ప్రాంతానికి చెందిన సోంపాల్‌రావు వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేసి దానిని చిన్న చిన్న ప్యాకెట్లతో పెట్టి విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం దూల్‌పేట్, మల్విపూర్ ప్రాంతాలల్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం రావడంతో ఎస్‌ఐ సాయి కిరణ్, హెడ్ కానిస్టేబుళ్లు యాదగిరి రాజు, యాదగిరి, మహేస్, రజనీకాంత్లు దినేష్‌ను అదపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.3.30 లక్షల విలువైన 17 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, సూపరిండెంట్ అంజిరెడ్డిలు అభినందించారు.

## చైన్ స్నాచర్ అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడితో పాటు దొంగ బంగారం కొనుగోలు చేసిన వ్యక్తిని సైతం సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకట్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన గటాడి సాయికుమార్ అలియాస్ శ్రీనివాస్ (26) సరూర్‌నగర్‌లో నివాసముంటున్నాడు. లేడీస్ హెయిర్ డ్రెస్సర్ వ్యాపారం నిర్వహిస్తున్న సాయికుమార్ రాపిడోలో రైడర్‌గా కూడా పనిచేస్తున్నాడు. డబ్బులు సులువుగా సంపాదించేందుకు చైన్‌స్నాచింగ్‌లు చేయాలని నిర్ణయానికి వచ్చాడు. మలక్‌పేటలోని ముంతాజ్ కాలేజీ సమీపంలో ఈనెల 18న రాత్రి నడుచుకుంటూ వస్తున్న వృద్ధ మహిళా మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలను లాక్కుని నంబర్ ప్లేట్ లేని హోండా యాక్టివాపై పరారయ్యాడు. చోరీ చేసిన ఆభరణాలను ఆర్మూర్‌కు వెళ్లి శ్రీరామ్ శ్రీనివాస్‌కు రూ.1.30 లక్షలకు విక్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి వివరాలను సిసిటివి ద్వారా రాబట్టారు. ఆర్మూర్‌కు వెళ్లిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడు సాయికుమార్‌తో పాటు దొంగ బంగారం ఖరీదు చేసిన శ్రీరామ్‌శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3.50 లక్షల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

## గొంతులో చికెన్ ముక్క ఇరుక్కుని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మద్యం సేవించిన ఓ యువకుడు చికెన్ తిన్నాడు. గొంతులో ఇరుక్కుపోవడంతో ఊపిరి ఆడక మృతిచెందాడు.ఈ సంఘటన సైదాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ అన్నారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ (39) శనివారం రాత్రి ఇంటి నుంచి బయలుదేరి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌కు ఆర్‌టిసి బస్సులో వచ్చాడు. అక్కడి నుంచి బగ్గా వైన్స్ వద్ద మద్యం సేవించాడు. ఆ తరువాత ఎదురుగా ఉన్న బిర్యాని హోటల్‌లో చికెన్ తిన్నాడు. అదికాస్తా అతని గొంతులో ఇరుకున్ని ఊపిరి సరిగా ఆడకుండా అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. సైదాబాద్‌లో తన సోదరి ఇంటికి వెల్లేందుకు ఆటో ఎక్కాడు. ఆటోలోనే చనిపోయాడు. సైదాబాద్ చేరుకున్న తరువాత ఆటో డ్రైవర్ వెనకాల కూర్చున్న శ్రీకాంత్‌ను చూసేసరికి చనిపోయి ఉన్నాడు. భయపడిన ఆటోడ్రైవర్ శవాన్ని ఫుట్‌పాత్‌పై పడేసి పారిపోయాడు. పోలీసులు మృతదేహానికి ఉస్మానియా మార్చురిలో పోస్టుమార్ట నిర్వహించగా అసలు విషయం బయటపడింది. గొంతులో చికెన్ ముక్క ఇరుక్కుపోవడంతో చనిపోయాడని తేలింది.

## రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది : ఎమ్మెల్యే శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రైతు శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం విధి విధానాలను విడుదల చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.

**అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తాం...** అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ వివరించారు. ఏడాదిలోగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను వర్తింపజేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బాబర్‌ఖాన్, బాల్‌రాజ్ గౌడ్, మహ్మద్ ఇబ్రహీం, శేఖర్, సీతారాములు, లింగారెడ్డిగూడ అశోక్ ఉన్నారు.

### వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**కొత్తూరు:** వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ సూచించారు. ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో ఉన్న అండర్‌పాస్ రహదారిని పరిశీలించారు. కార్యక్రమంలో జె.సుదర్శన్ గౌడ్, సిద్దార్థ, హరినాథ్‌రెడ్డితోపాటు వ్యాపారస్తులు ఉన్నారు.

# ఎల్లో అలర్ట్

### పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం హెచ్చరిక

### రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో మరోమూడురోజులు వర్షాలు కు రుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పలుచోట్ల ఉరుము లు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షా లు కురుస్తాయన్నారు. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడ మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయన్నారు. మంగళవారం నుంచి బుధవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు. ఆదివారం మంచిర్యాల, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, సంగారెడ్డితో పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసింది. అత్యధికంగా మంచిర్యాల జిల్లా కాసిపేటలో 6 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందన్నారు.







హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఆదివారం భారీవర్షం కురిసింది. మధ్యా హ్నం వరకు ఉక్కపోతతో నగర ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అయితే సాయంత్రం ఒక్కసారిగా ఆకా శం మేఘావృతమై కారు మబ్బులు కమ్ముకున్నాయి. భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీనితో వరద నీటితో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. నగరంలోని పలు ప్రాంతాలు వర్షంతో తడిసిముద్దయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరంలోని మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, ఫిలింనగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, సనత్‌నగర్, ఎల్‌బి నగర్, నాగోల్, చైతన్యపురి, కొత్తపేట్, సరూర్ నగర్, ముషీరాబాద్, చిక్కడపల్లి , రాంనగర్, ముషీరాబాద్, అశోక్‌నగర్, చాదర్‌ఘాట్, సైదాబాద్, చంపాపేట్, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మలక్‌పేట రైల్వేబ్రిడ్జి కింద భారీ గా వరద నీరు చేరింది. చాదర్‌ఘట్ నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లే ట్రాఫిక్ స్తంభించిపోయింది. వనస్థలిపురం వద్ద భారీ వర్షానికి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. రహదారి విస్తరణ పనులు చేస్తుండటంతో వరద నీటితో వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కున్నారు. మరోవైపు చింతలకుంట వద్ద ట్రాఫి క్ రద్దీ ఏర్పడింది. వరదనీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదిలాయి. పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ మళ్లించేందుకు పోలీసుల చర్యలు చేపట్టారు.

### కూలిన విద్యుత్ స్తంభాలు.. సరఫరాకు అంతరాయం...

పలుచోట్ల లైన్లు మరమ్మతు చేపట్టిన అధికారులు.. ఆదివారం సాయంత్రం నుండి కురిసిన భారీ వర్షాలకు రాజధాని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో చెట్లు కూలి విద్యుత్ స్తంభాలు, లైన్లపై పడడంతో స్తంభాలు నేల రాలాయి. పలు చోట్ల కరెంటు లైన్ల వైర్లు తెగి పోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం తెలుసుకున్న దక్షిణ తెలంగాణ విద్యుత్ శాఖ టిఎస్ ఎస్‌పిడిసిఎల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులకు దిగారు. కొన్ని చోట్ల కొన్ని గంటల్లోనే మరమ్మతు పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించగా, మరి కొన్ని చోట్ల విరిగిన విద్యుత్ స్థంభాలను పునరుద్ధరించే పనిలో నిమగ్నమవుతున్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ఆనంద్ నగర్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. 11 కెవి ఫీడర్ సాయినగర్ పరిధిలోనూ ఒక విద్యుత్ స్తంభం కూలినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కాగా కొన్ని గంటల వ్యవధిలోనే పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం : జంగయ్య




**ప్రజాపక్షం/షాబాద్:** కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే ఎఐటియుసి నిరంతర పోరాటాలు చేస్తుందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఏఐటియుసి నూతన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ షాబాద్ మండలంలో విస్తృతంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని, వేలాది మంది కార్మికులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని వివరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటియుసి నిరంతర పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, యాజమాన్యాల దోపిడికి వ్యతిరేకంగా ఏఐటియుసి పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా పరిశ్రమ యాజమాన్యంపై పోరాటాలు చేసేందుకు సిద్దంగా ఉంటాయని హెచ్చరించారు. ఇతర్ రాష్ట్రాల నుండి వస్తున్న కార్మికులకు చట్ట బద్దంగా 50వేతనాలు ఎక్కువగా ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికి ఏ పరిశ్రమ యాజమాన్యం అమలు చేయడం లేదన్నారు. కార్మికులను నిలువు దోపిడికి పాల్పడుతున్న యాజమాన్యాలపై ఏఐటియుసి నిరంతర పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి నారాయణ శాబా, సిపిఐ మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, రఘురాం, మధు, మహిళా సంఘం నాయకురాలు మంజుల రాములు, జాంగీర్, మహమూద్ తదితరులు ఉన్నారు.

## పెరిగిన కూరగాయల ధరలు

### టమాటా @ 100



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పెరిగిన కూరగాయాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల వాసులు కూరగాయాల ధరలను వింటనే బెంబేలెత్తిపోతున్నారు.హైదరాబాద్ నగరంలో వీటి ధరలు మరింత అధికంగా ఉండడంతో ఇక్కడ నివసిస్తున్న నిరుపేద వర్గాల ప్రజలు ఏమి కొనేటట్టూ లేదు, ఏమి తీనాలో అంటూ గత పాటను గుర్తు చేసుకుంటున్నారు. అన్ని కూరగాయాల ధరలు కిలోకు రూ.100లకు పైకి ఎగబాకడంతో ఏమి కోనాలో తేల్చుకోలేకపోతున్నారు. ఏది ఉన్నా, లేకపోయినా అన్ని వేళ్లాలో సామాన్యుడి అన్ని వంటల్లో ఎదిగిపోయే టమాటా సైతం రూ.100ల మార్కును దాటడంతో మరింత ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల వరకు రూ.100లకు 5 కిలోలు ఉన్న ఉల్లిగడ్డ కూడా కిలో రూ.50 నుంచి రూ 60ల ధర పలుకుతుండడంతో ఉల్లి ధర ఘాటుకు పేదలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. బినిస్ కాయ ఏకంగా కిలో రూ.150 నుంచి రూ.160 పలుకుతుండగా, పచ్చి మిర్చి కిలో రూ. 100 నుంచి రూ.120, దొండకాయ, బెంగకాయలు, వంకాయల కిలో ధరలు రూ.80 నుంచి రూ. 100లకు చేరాయి. రైతు బజార్లలోనే ధరలు మండి పొతుంటే బహిరంగ మార్కెట్‌లో మరింత అధిక ధరలు నగరవాసులకు ధడ పుట్టిస్తున్నాయి. గత ఎండాకాలంలో ఎండ దెబ్బలకు అశించిన స్థాయిలో కూరగాయాల తోట పెరగపోగా, మేమూడోవారంలో వరుసగా కురిసిన భారీ అకాలవర్షాల కారణంగా మరింత దెబ్బతిన్నాయి. దీనికి తోడు జూన్ మొదటి వారంలోనే నైరుతి రుతు వపనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఇప్పటీ వరకు కురవాల్సిన వర్షాలు పడకపోవడంతో మార్కెట్ డిమాండ్ మేరకు పంట దిగుబడి లేకపోవడంతో అన్ని కూరగాయాల ధరలు మండిపోతున్నాయి. డిమాండ్ మేరకు కూరగాయాలు మార్కెట్‌కు వస్తే తప్ప ధరలు తగ్గే అవకాశం ఉండదని మార్కెట్ల అధికారులు వెల్లడించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

**ప్రజాపక్షం/హయత్ నగర్ :** సమస్యల పరిష్కారం కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలో పలు సమస్యలపై జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ పరిధిలోని శివ గంగ కాలనీ,వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ,వరద నగర్,ఆర్.టి సి కాలనీ,తోపాటు సిఎస్‌ఆర్ కాలనీ నుండి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో శ్రీశైలం, నరేష్, బాబు రావు, శ్రీధర్ రెడ్డి, నర్సింహా యాదవ్, కోటయ్య, సత్యం,నరేంద్ర కుమార్, చిన్న యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

**ప్రజాపక్షం/నార్సింగి:** గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ గ్రామంలోని బొడ్రాయి దేవత మొదటి వార్షికోత్సవ ఉత్సవా లు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టిపిపిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి , నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ విజయ్ బాబు, కౌన్సిలర్ దుర్గేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురవాలని గ్రామ దేవతకు కోరుకున్నాను అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నల్లు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహేశ్వరంలోనే 'ఎఐ' సిటీ..!

### 200 ఎకరాల్లో విస్తరణకు సన్నాహాలు

### వెయ్యి ఎకరాల్లో ఎలక్ట్రానిక్ సంస్థల ఏర్పాటుకు సంప్రదింపులు

### ఫార్మా భూముల్లో బల్క్‌డ్రగ్ కంపెనీల ఏర్పాటుకు స్వస్తి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ఎమర్జింగ్ టెక్నాలజీల్లో ఒకటైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ(ఎఐ సిటీ)ని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఐటీశాఖ భావిస్తున్నట్లు తెలిసింది.ఐటీకారిడార్‌గా గుర్తింపు పొందిన గచ్చిబౌలి,మాదాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటం, అనువైన స్థలాలు అందుబాటులో లేకపోవడంతో అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి సమీపంలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గంలోని ఈసిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఔటర్‌రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండడం తోపాటు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 15 కిలోమీటర్ల పరిధిలో అనువైన స్థలాలను అన్వేశించే పనిలో సంబంధిత శాఖల అధికారులు నిమగ్నమయ్యారు. జులైలో మహనగరం వేదికగా నిర్వహించే ఏఐ సదస్సులో ప్రభుత్వం అధికారికంగా ఈఅంశాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇదే జరిగితే స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించడం మేకకుండా భూముల ధరలకు మరింత రెక్కలొచ్చే అవకాశం లేకపోలేదు., కోకాపేట, నార్సింగి, మణి కొండా, గండిపేట, సైబరాబాద్ సిటీలను మించి మరో విశాలమైన మహానగరం ఈప్రాంతంలో ఆవృితం కాబోతోంది.



### మరో మహానగరం ఆవిష్కృతం

మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పరిధిలో ఫార్మాసిటీని ఏర్పాటు చేయాలని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం భావించింది. ఆ మేరకు కందుకూరు, యాచారం, కడ్తాల్ మండలాల పరిధిలోని పది గ్రామాల్లో 19,330 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది.ఇప్పటికే 14,000 ఎకరాలు సేకరణ పూర్తి చేసింది. వీటిలో ప్రభుత్వ,అసైన్డ్ భూములే అధికం. 450 పైగా బల్క్ డ్రగ్ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు కాబోతున్నట్లు ప్రకటించింది.అయితే ఈ కంపెనీల వల్ల భారీగా వాయు, జల కాలుష్యం తో పశు, పక్షాదులతో పాటు ప్రజల ప్రాణాలు ఫణంగా పెట్టాల్సి వస్తోందనే ఆందోళన కూడా వ్యక్తం అవుతుంది. ఇదే సమయంలో కొంతమంది రైతులు సైతం తమ పట్టా భూములను ప్రభుత్వానికి ఇచ్చేందుకు నిరాకరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రేస్ ప్రభుత్వం ఫార్మాసిటీని రద్దు చేసి, రైతుల నుంచి బలవంతంగా సేకరించిన భూములను తిరిగి వెనక్కి ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన త ర్వాత ఫార్మాసిటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భూములను తిరిగి ఇవ్వక పోగా..అప్పటికే ప్రభుత్వం సేకరించిన ఈ భూముల్లో మల్టీజోన్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటిచింది. కానీ తాజాగా పొల్యూషన్ రహిత ఫార్మా కంపెనీలకు అనుమతినిచ్చి,పొల్యూషన్ అయితే కంపెనీలను మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నంలొ ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

### మరో మహా నగరంగా మహేశ్వరం

మహేశ్వరం చుట్టూ మరో మహా నగరం ఆవృితం కాబోతుంది. జాతీయ,అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సంస్థలు ఇక్కడ భారీగా నిర్మాణాలు చేపట్టనున్నాయి. ఆకాశ హార్మాలు,ఐటీ కంపెనీలు పెద్దసంఖ్యలో తరలిరానుండటం ఇక్కడి వారికి కలిసి వచ్చే అంశం.

### జపాన్ పెట్టుబడులు

ఫార్మా భూముల్లో ప్రజలకు హాని కలిగించే బల్క్‌డ్రగ్ కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం దాదాపుగా స్వస్తి పలికింది.వాటి స్థానంలో ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.ఇప్పటికే కొంగర కలాన్ వేదికగా ఫాక్స్‌కాన్ కంపెనీ ఏర్పాటైంది.పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. త్వరలోనే ఆ సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. ఇక్కడ సుమారు మూడు వేల మందికిపైగా ఉపాధి అవకాశం లభించే అవకాశాలు ఉన్నాయి. దీనికి సమీపంలోనే ఫార్మా భూములు ఉండటం,పారిశ్రామిక రంగానికి కలిసి వచ్చే అంశం. ఓ ప్రముఖ జపాన్ కంపెనీ సైతం ఇక్కడ పెద్ద మొత్తంలో పెట్టుబడులు పేట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఆ కంపెనీకి ఈ ఫార్మాసిటీలో ని 200 ఎకరాలు కేటాయించే అవకాశం ఉంది.ఇప్పటికే కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్ పేట సర్వే నం.112లోని 20 ఎకరాల్లో మహేశ్వరం మెడికల్ కాలేజీ ఏర్పాటు కాబోతోంది.రూ.160 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం, రూ.400 కోట్లతో ఆస్పత్రి భవనం కూడా అందుబాటులోకి రాబోతోంది. త్వరలోనే ఈ ప్రాంతం మెడికల్, ఎడ్యుకేషనల్ హబ్‌గా మారబోతోంది.

